నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 5 మార్చి 2025 | పేజీలు 9

### పెద్దపంజాణి మండలంలో
## మూసివేత దిశగా పలు పాఠశాలలు

**ఎంఈఓల నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించుకుంటున్న విద్యార్థులు...**

**వసతులు ఉన్నా.. విద్యార్థుల శాతం తక్కువ ఉండడంతో మూసివేత దిశగా పాఠశాలలు**

**ప్రజా ప్రతినిధులు మండిపడినా ఎంఈఓలలో రాని మార్పు**

మండల విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి పెద్దపంజాణి మండలంలో పలు పాఠశాలలు మూసి వేత దిశగా అడుగులు వేస్తున్నాయి. వసతులు ఉన్నా.. విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండడంతో ప్రభుత్వం మూసివేయాల్సిన పరిస్థితిని ఎంఈఓలు తీసుకొచ్చారు. ప్రజాప్రతినిధులు ఒకటికి పలుమార్లు మండిపడిన మండల విద్యాశాఖ అధికారుల్లో మార్పు రాలేదు. వారి నిర్లక్ష్యానికి విద్యార్థులు మూల్యం చెల్లించుకునే దుస్థితే ఈ కథనం.

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయండి, ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచండి అంటూ ప్రభుత్వం పలుసూచనలు చేసినా పెద్దపంజాణి మండలంలో మండల విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరు పలువిమర్శలకు దారితీస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనుటకు అన్ని వసతులు ఉన్నా పాఠశాలల్లో విద్యార్థుల శాతం ఆశాజనకంగాలేదని పలు పాఠశాలలు మూసివేత దిశగా కొనసాగుతున్నాయనేది యదార్థం. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడికి

మిగతా 4లో



## స్టైఫండ్ పెంచే వరకు వెటర్నరీ విద్యార్థుల సమ్మె

**వసతి గృహాల ఖాళీ వైపు అడుగులు**

**ముఖం చాటేసిన మంత్రి**

**ప్రిన్సిపల్ సెక్రటరీ అసహనం**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పశువైద్య విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెను నిరవధికంగా చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. నెల రోజులుగా పశు వైద్య విద్యార్థుల స్టైఫండ్ ఇతర సమస్యలపై రిలే నిరాహార ధీక్షలు చేస్తున్నారు. అయితే మంగళవారం సచివాలయంలో శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ఉప కులపతికి రాజదానిలో మంత్రిని కలిసేందుకు వెళ్లగా విఫలమైనట్లు తెల్సింది. ఇదే సమయంలో ఆ శాఖ పధాన కార్యదర్శి విద్యార్థుల సమస్యలపై చర్యలు తీసుకునేందుకు విముఖత చూపినట్లు సమాచారం. దీనికితోడు విద్యార్థులు సమస్యను తేలిగ్గా తీసుకుంటా తదుపతి చర్యలు తీసుకోవాలని ఉపకులపతిని ఆదేశించినట్లు తెలిసింది. దీంతో విద్యార్థుల సమ్మెపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నట్లు సమాచారం. నెల రోజులుగా ఆందోళన చేస్తూ తరగతులు భహిష్కరించి తమ పోరాటం సాగిస్తున్నారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూల దృక్పదంతో ఉన్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెల్సింది. పశువైద్య విద్యార్థులకు స్టైఫండ్‌ను పది వేలకు పెంచాలని ముఖ్యమంత్రి ఆదేవించినా ఆ శాఖ ఉన్నతాధికారులు రూ.9370లకు నిర్ణయం తీసుకుంటూ జిఓ విడుదల చేసేందుకు సిద్ధం చేసినట్లు తెల్సింది. దీనిపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేయడంతో ఆ

మిగతా 2లో




## అభివృద్ధిబాటలో నాయుడుపేట మున్సిపాలిటీ

- ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెడుతున్న కమిషనర్ షేక్.ఫజులుల్లా
- కమిషనర్ ఆధ్వర్యంలో గ్రీన్ నాయుడుపేటగా జిల్లాలోని నెంబర్ ఉండాలని సంకల్పంతో ఆదర్శంగా మారనున్న నాయుడుపేట మున్సిపాలిటీ
- శభాష్ కమిషనర్ అంటున్న నాయుడుపేట పట్టణ ప్రజలు



8 లో

### చిత్తూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాల జూనియర్ అసిస్టెంట్
# సాయికుమార్‌పై సీఎంకి ఫిర్యాదు

**చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో జూనియర్ అసిస్టెంట్ డిమాండ్**

**మరణ ధృవీకరణ పత్రం కోసం అరునెలలుగా ఆఫీసు లో పడిగాపులు,**

**జూనియర్‌అసిస్టెంట్ విధినిర్వహణలో మద్యం మత్తులో వీరంగం**

**అసభ్యకరంగా మాట్లాడిన జూనియర్ అసిస్టెంట్**

**చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో జూనియర్ అసిస్టెంట్ దే హవా**

**ఫైళ్ళు దులపాలంటీ పైసాలు ఇవ్వాలి... ఆస్పత్రి సిబ్బంది ఆవేదన**

**రౌడీ అవతారంలో జూనియర్ అసిస్టెంట్**

**జూనియర్ అసిస్టెంట్‌పై విచారణ జరిపి న్యాయం చేయండి**

**బాధితుడు యం.సుధాకర్ విజ్ఞప్తి**

**చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మరణ దృవీకరణ పత్రం ఖరీదు రూ.50వేలు**




**ఐరాల, మేజర్‌న్యూస్:** నిరుపేద కుటుంబానికి చెందిన ఒక వ్యక్తి మృతి చెందిగా మరణ ధృవీకరణ పత్రం మంజూరు చేయాలంటే రూ.50వేలు జూనియర్ అసిస్టెంట్ డిమాండ్ చేసిన సంఘటన చిత్తూరుజిల్లా వైద్య విధాన పరిషత్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో జరిగింది. భాదితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా ఐరాల మండలం

మిగతా 8లో

## పరిశుభ్రతతోనే స్వచ్ఛ తిరుపతికి ప్రత్యేక గుర్తింపు

కమిషనర్ ఎన్.మౌర్య

4 లో



## రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.23 (బుధవారం)
సెహరి : 5.11 (గురువారం)

## కూటమి ప్రభుత్వం స్మశానాల జీఓ 1235ను అమలు చేయాలి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఎస్సీ ఎస్టీలు పక్కా స్మశానాల కోసం పోరాటాల ద్వారా సాధించుకున్న జీవో నెంబర్ 1235 ను కూటమి ప్రభుత్వం ప్రతిష్టముగా అమలు చేయాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి .మునిరత్నం డిమాండ్ చేశారు. అందులో భాగంగా మంగళవారం పలమనేరు పట్టణంలోని మానవ హక్కుల కార్యాలయంలో పార్థసారధి అధ్యక్షతన ఈ విషయంపై సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ కులాలు పక్కా స్మశానాల లేక చనిపోయిన శవాలను కుంటలు చెరువులు,వంకల్లో పూడ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పెద్ద ఎత్తున ప్రజా సంఘాలు ఉద్యమించడంతో అప్పట్లో అధికారంలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జస్టిస్ పున్నయ్య కమిషన్ను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. జస్టిస్ పున్నయ్య రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ గ్రామాలను పరిశీలించిన అనంతరం 360 పేజీలు నివేదికలో ఎస్సీ ఎస్టీల పై దాడులు, వివక్షత తో పాటు, స్మశానాలు లేక అవస్థలు పడుతున్న స్థితిగతులను సమర్పించారన్నారు. పున్నయ్య కమిషన్ సిఫారసులతోపాటు ఎస్సీ ఎస్టీ సంఘాలు ప్రతిఘటించడంతో మేలుకున్న ప్రభుత్వం జీవో నెంబర్ 1235 ను విడుదల చేసిందన్నారు. అయినా జీవో వచ్చినప్పటికీ ఎక్కడ కూడా దాన్ని అమలు పరచడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశాల్లో జీవో నెంబర్ పై అధికారులను నిలదీసిన వారిలో చీమకుట్టినంత చలనం లేకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ భూములను భూ ఆక్రమణదారులు దర్జాగా ఆక్రమించు కుంటుంటే చూచి చూడనట్లు వ్యవహరించే అధికారులు ఎస్సీ ఎస్టీలు స్మశానాల విషయంలో ఎందుకు మీనమేషాలు వేశారో కాలమే నిర్ణయిస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీలకు చట్టాలు ఉన్నప్పటికీ వాటిని అమల పరచడములో ప్రభుత్వాలు, అధికారులు వైపల్యం చెందారని మండిపడ్డారు. డివిజన్ కార్యదర్శి మణి, డప్పు కళాకారుల నాయకులు,గుర్రం.సుబ్రమణ్యం, యువజన అధ్యక్షులు సోము శేఖర్ మాట్లాడుతూ.... ప్రజల మెప్పు కోసం ప్రభుత్వాలు జీవోలు విడుదల చేస్తే సరిపోదని అవి అమలవుతున్నాయో లేదో తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వం బాధ్యత రాహిత్యంగా వ్యవహరించడంతో అధికారులు కూడా అదే దారిలో ప్రయాణిస్తారన్నారు. ఇప్పటికైనా ఇదే ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం జీవో 1235ను అమలు చేసి తన చిత్తశుద్ధినినిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, వరలక్ష్మి, సుమతి,సాంబశివ, రామకృష్ణారెడ్డి, మురళి, చిన్న,రాజన్న, వడివేలుతో పాటు పదిమంది సభ్యులు పాల్గొన్నారు.

## ఎండిఎఫ్ ఉత్పత్తిని మెరుగుపరుస్తున్న గ్రీన్‌ప్యానెల్

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్:** అధునాతన ఉత్పాదక సామర్థ్యాలను గ్రీన్‌ప్యానెల్ యొక్క సాటిలేని వృద్ధి పథం దేశీయ అంతర్జాతీయ మార్కెట్లలో దాని నిరంతర వృద్ధికి ఎండిఎఫ్ సంస్థ అతిపెద్ద వుడ్ ప్యానెల్ తయారీదారు ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి వద్ద అత్యాధునిక తయారీ కేంద్రంలో కొత్త ఉత్పత్తి శ్రేణిని ప్రారంభించింది. గ్రీన్ ప్యానెల్ విభాగ హెడ్ శోభన్ మిట్టల్ మాట్లాడుతూ ఈ వ్యూహాత్మక విస్తరణ పరిశ్రమలో గ్రీన్‌ప్యానెల్ నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ, తద్వారా కంపెనీ మొత్తం ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. కొత్త శ్రేణిని చేర్చడంతో గ్రీన్‌ప్యానెల్ యొక్క వార్షిక ఎండిఎఫ్ తయారీ సామర్థ్యం 660,000 సీబీఎం నుండి 891,000 సిఎంబికి పెరిగిందన్నారు. పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి మరియు మార్కెట్లో కంపెనీ ఆధిపత్య స్థానాన్ని కొనసాగించడానికి దాని నిబద్ధతను బలోపేతం చేస్తుందన్నారు. ఈ కీలకమైన ఘటనను పురస్కరించుకొని, గ్రీన్‌ప్యానెల్ తన మొదటి బోర్డు ఉత్పత్తికి గుర్తుగా ఒక కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. దేశంలోని అతిపెద్ద ఎండిఎఫ్ తయారీదారుగా, గ్రీన్‌ప్యానెల్ 1.5 మిమీ నుండి 1.7 మిమీ వరకు సన్నని ఎండిఎఫ్ శ్రేణిని ప్రవేశపెట్టడం ద్వారా దాని ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను కూడా వైవిధ్యపరిచిందన్నారు. ఈ తాజా అడిషన్ వివిధ అనువర్తనాల్లో ఖచ్చితమైన–ఇంజనీరింగ్ ఎండిఎఫ్ పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీరుస్తుందన్నారు. ఈ కొత్త ఎండిఎఫ్ లైన్ అభివృద్ధి చెందుతున్న మార్కెట్ డిమాండ్లను తీర్చడానికి, అపరిమిత అవకాశాలను అందిస్తుందని చెప్పారు.

## వెంకటేశ్వర స్వామి గ్రామోత్సవంలో జగన్నాథం



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం తొండ మాన్‌పురం కలియుగ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలలో ప్రముఖ సంఘ సేవకులు, టిడిపి సీనియర్ నాయకులు రాచ గున్నేరి మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు, స్వామి వారి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని తదితరులు పాల్గొన్నారు.

# స్టైఫండ్ పెంచే వరకు వెటర్నరీ విద్యార్థుల సమ్మె

(మొదటిపేజీ తరువాయి)

జీఓను ఉప సంహరించుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయం విద్యార్థులపై ఒత్తిడి తేవడానికి హాస్టళ్లను ఖాళీ చేయించాలని, మెస్ సేవలను నిలిపివేస్తున్నట్లు నోటీసు జారీ చేశారిని తెల్సింది. విద్యార్థులను నిస్సహాయ స్థితిలోకి నెట్టే ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థుల హాస్టళ్లు మూసివేసి, మెస్ నిలిపివేసినా వెటర్నరీ విద్యార్థుల పోరాటం ఆగదు కరాకండిగా తెలియజేశారు. ఈరోజు నిరసనలో భాగంగా విద్యార్థులు వినూత్న ప్రదర్శన చేశారు. అందులో భాగంగా న్యాయ దేవత ముందు తీర్పు సిద్ధంగా ఉంది కానీ ఒక వైపున విద్యార్థుల కష్టం, వారి పోరాటం, వెటర్నరీ ప్రొఫెషన్ ప్రాముఖ్యత బరువైన బ్లాకులుగా తులాభారంలో నిలిచాయి. మరో వైపు, వారి అద్భుతమైన కృషికి ప్రతిఫలంగా ఇచ్చే తక్కువ మొత్తంలోని స్టైఫండ్ చిన్నపాటి పెట్టెలో ఉంచబడింది. తులాభారం సమతుల్యం కాదు విద్యార్థుల కష్టాల బరువు భారీగా ఉంది, మరి న్యాయం ఎటువైపుకి ఒరగాలని ప్రశ్నిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి. నెల రోజులుగా యూనివర్సిటీ మూగబోయిందని ప్రభుత్వానికి కళ్లెప్పుడో మూసుకుపోయాయని, విద్యార్థులు అణిచివేయబడ్డారని, వాళ్ల చేతులకు న్యాయం అనే పదమే సంకెళు ్లగా మారిందని ప్రదర్శనలో తెలియజేశారు. వెటర్నరీ విద్యార్థులు దేశం కోసం పనిచేస్తున్నా వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, ఈ పోరాటం న్యాయం సాధించేదాకా ఆగదని స్పష్టం చేశారు. వెటర్నరీ విద్యార్థుల ఆక్రోశం సమాజం వినాలని, బాధ్యత వహించాల్సిన వారు స్పందించాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇంటర్న్‌కు 7,000, విద్యార్థులకు 9,000, విద్యార్థులకు ?10,000 మాత్రమే స్టైఫెండ్ అందుతోంది. గత 13 ఏళ్లుగా ఈ మొత్తం పెరగలేదు. ఇది మిగిలిన వైద్య రంగాల స్టైఫెండ్‌తో పోల్చితే చాలా తక్కువగా ఉంది. వెటర్నరీ విద్యార్థులు ఇంటర్న్‌కు ?25,000, విద్యార్థులకు 50,000, విద్యార్థులకు 75,000 స్టైఫెండ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 6న, %శ్రీ% పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు విద్యార్థి ప్రతినిధులు కలిసి తమ సమస్యను వివరించారు. 2022లో 22 రోజుల సమ్మె చేసినప్పటికీ హామీలు అమలుకాలేదు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, మంత్రి అచ్చెన్నాయుడు విద్యార్థుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వంపై విద్యార్థుల నమ్మకం ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఏ అధికారిక ప్రకటన రాలేదని తెలిపారు. వెటర్నరీ విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడటం లేదు%-%కేవలం తమ హక్కును సాధించుకోవడమే లక్ష్యంగా చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడటం ఆపి పశు వైద్య విద్యార్థుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి. ఈ పోరాటం ఎక్కడా ఆగదు! వెటర్నరీ విద్యార్థుల ఆక్రోశం సమాజం వినాలి. బాధ్యత వహించాల్సిన వారు స్పందించాలి. సమానత్వం, గౌరవం, న్యాయం లభించే వరకు ఈ నిరసన కొనసాగుతుందని త్వరలో సమ్మెను మరింత ఉధృతం చేయనున్నట్లు ప్రకటించారు.

# ఘనంగా జాతీయ లైన్‌మెన్ దినోత్సవం

**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు పట్టణంలోని విద్యుత్ డివిజనల్ ఆఫీస్ నందు మంగళవారం ఘనంగా జాతీయ లైన్మెన్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి డివిజన్ విద్యుత్ సూపరిండెంట్ సురేంద్రనాయుడు పాల్గొన్నారు. అనంతరం ఆయన లైన్మెన్ ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఏటా మార్చి 4వ తేదీ జాతీయ లైన్మెన్ దినోత్సవం గుర్తించి జరుపుకోవడానికి అవకాశం కల్పించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ లైన్ మాన్ ప్రతి ఒక్కరూ కీలకమైన వ్యక్తులని కొనియాడారు. వారికి ముందస్తు జాగ్రత్తలు సూచనలు అందించారు. సమాజానికి కరెంటు కోతలు లేకుండా



నిర్వహించడంలో లైన్ మాన్ పాత్ర చాలా కీలకమైందని తెలియజేశారు. కరెంటు పోతే ప్రతి ఒక్కరు మొట్ట మొదటి గుర్తించేది విద్యుత్ విద్యుత్ లైన్మెన్ అని తెలిపారు. ప్రతిభ కనబరిచిన లైన్మెన్ లందరికి కూడా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఈలు దేవాశీర్వాదం, బాలాజీ, ఏడిఈలు శంకరయ్య, రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు రైల్వే స్టేషన్‌లో సమస్యలు పరిష్కరించండి

### ఎంపీ గురుమూర్తికి విజ్ఞప్తి

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రైల్వేస్టేషన్‌లో సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని వైసిపి నాయకులు ఎంఎపి గురుమూర్తికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం ఎంపిని కలసిన నాయకులు గూడూరు రైల్వేస్టేషన్ ప్రాధాన్యతను వివరించారు. జంక్షన్ కేంద్రమైన గూడూరు రైల్వేస్టేషన్‌లో రైళ్లు నిలుపుదల, ఇతర అవసరాలు పరంగా సౌకర్యాలు లేక ప్రయాణికులు, వాణిజ్య అవసరాలు కోసం ఏన్నో ఇబ్బందులు పడుతూన్నారని పేర్కొన్నారు. తూర్పు గూడూరు నుంచి పడమర గూడూరు వెళ్లే ప్రయాణికులు నెల్లూరు వైపు వున్న అండర్ బ్రిడ్జి చాలా ఇరుకుగా వున్నందున వాహనదారుల ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతూన్నారు. అండర్ బ్రిడ్జిని వెడల్పుచెసి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. రైల్వేస్టేషన్‌లో మొదటి ఫ్లాట్ ఫారంలో దక్షణంవైపు ఫుట్ ఓవర్‌బ్రిడ్జికి లిఫ్ట్‌సౌకర్యం కల్పించాలని కోరారు. మూడు, నాలుగు,ఐదు ఫ్లాట్ ఫారంలకు షెల్టర్స్‌లేక ప్రయాణికులు ఎండకు ఎండి, వానకు తడుస్తున్నట్లు తెలిపారు. పడమరవైపు టికెట్ కౌంటరుకు ఐదవ నెంబరు ఫ్లాట్‌ఫారంకు మధ్య రోడ్డు లేనందున ప్రయాణికులు ఇబ్బంది పడుతూన్నారని రోడ్డు ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు ఏంతో సౌకర్యంగా వుంటుందని తెలిపారు. తిరుపతి నెల్లూరు మధ్య పాస్టుపాసింజరు ఉదయం, మద్యాహనం మరియు సాయింత్రం సమయాల్లో ఏర్పాటు చేస్తే వెంకటేశ్వర స్వామిని, ఉద్యోగస్థులకు, ఇతర ప్రయాణికులకు ఏంతో వుపయుక్తం గా వుంటుంది. గూడూరులో అన్ని రైళ్లు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గూడూరు పట్టణానికి చెందిన వైస్సార్సీపీ నాయకులూ వేగూరు భరత్ రెడ్డి, ఎస్‌కె షాను, నవీన్ కుమార్ ఎంపి గురుమూర్తిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. వైకాప నాయకులు వివరించిన సమస్యలపై ఎంపి గురుమూర్తి సానుకూలంగా స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



## విద్యార్థినికి ఆర్థిక సాయం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం, ఓడూరు గ్రామంలోని గిరిజన కాలనీకి చెందిన సిద్ధపరెడ్డి రేణుక పైచదువుల నిమిత్తం పదివేల రూపాయలను రాజనేని రామా నాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థా పక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు దాతృత్వంతో ట్రస్ట్ సభ్యులైన బాబు, ప్రజేంద్రారెడ్డి ద్వారా మంగళ వారం ఓడూరు గ్రామంలోని పాఠశాలలో అందించారు. రేణుక తల్లిదండ్రులు ఇద్దరూ డయాలసిస్ పేషెంట్లు అవడంతో వారి ఆర్థిక పరిస్థితి బాగాలేనందున ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి నాయకురాలు గుండాల లీలావతి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## జీవ వైవిధ్యంపై అవగాహన

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఎస్‌కెఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ జువాలజీ ఆధ్వర్యంలో జీవవైవిధ్యంపై సమావేశం ఏర్పాటు చేశారు. మంగళ వారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్ర మంలో నెల్లూరు డికె డబ్ల్యూ కాలేజీ జువాలజీ అధ్యాపకురాలు డాక్టర్ సి.హెచ్. లలిత కుమారి జీవవైవిధ్యం పరిరక్షణపైన విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లా డుతూ మానవ వికృత చర్యల వల్ల వన్య ప్రాణులకు హాని కలుగుతుందని వాటిని సంరక్షించు కోవాల్సిన అవసరం ఉందని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శివప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన జీవవైవిధ్యం ప్రకృతి సమ తౌల్యానికి దోహదపడుతుందని, వన్యప్రాణుల పరిరక్షణ, కనుమరుగైపోతున్నటువంటి వివిధ జీవజాతులను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరి మీద ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.విజయమహేష్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. పీర కుమార్, అధ్యాపకులు శ్రీధర్ శర్మ, కిరణ్మయి, ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్ మైమూన్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.నారాయణరాజు, లక్ష్మి హిమబిందు, రవి రాజు, శైలజ, సుందరమ్మ ఇతర అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో జన్మదిన వేడుకులు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని నెల్లిపూడి పంచాయతీ పరిధిలోని సిదిగుంటపాలెం సెక్టారు అంగన వాడీ కేంద్రం వెంకటరెడ్డిపాళెంలో మౌనిక అనే పాపకి పుట్టినరోజు వే దకలను జరుపుకున్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎఫ్ ఎల్ ఎన్ ట్రైనింగ్ సందర్భంగా సీడీపీఓ మునికుమారి, సుఫర్ వైజర్ బుజ్జమ్మ ఆటలు, పాటలు, కథలు, సృజనాత్మకథ సంసిద్ధ పిల్లలన్ని బాగా ఆనందంగా ఉండేలా చూడాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త చెన్నమ్మ ఆయా సుధమ్మ . తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## బెల్టు షాపులపై దాడులు... ఒకరిపై కేసు నమోదు



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో అక్రమ మద్యం బెల్టు దుకాణాలపై మంగళవారం ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మండల పరిధి లోని కల్లూరు కొత్తపాళెం గ్రామంలో అక్రమంగా మద్యం బెల్టుదుకాణం నిర్వహిస్తున్న రాయిపు ఏడు కొండలును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 10 మద్యం క్వార్టర్-బాటిళ్లు సాధీనం చేసు ని ఏడుకొండలుపై కేసు నమోదు చేపినట్లు సీఐ ఆరియువిఎస్ ప్రసాద్ తెలిపారు. ఈ దాడుల్లో వాకాడు ఎక్సైజ్ అధికారులతోపాటు గూడూరు ఇఎస్‌ఎఫ్‌ఎఫ్ టీమ్ అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు సమాజానికి చేటు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మహిళా దినత్సవం సందర్భంగా బాల వివాహాల కారణంగా జరిగే అనర్ంధాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిల్లకూరు మండలం పాలిచర్లవారిపాళెం గ్రామంలోని ఎస్‌టి అంగన్ వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమం లో సిడిపిఓ మెహబూబి మాట్లాడుతూ మహిళల ఆదరోగ్యం బాలికల సంతోషంపై చిన్నారులు తల్లులు, బాలింతలకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు కూడ తమ పిల్లలకు చిన్న వయస్సులో వివాహాలు చేయకుండా సహకరించాలని కోరారు. పెళ్లి వద్దు చదువు ముద్దు నినాదంతో బాలికలలో చెతన్యం నింపుతూ ర్యాలీగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగ్‌వాడి సూపంవైజర్ రేణుకమ్మ, కార్యకర్త కిష్టమ్మ, హెల్పర్ భవాని పాల్గొన్నారు.



# జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం

**గూడూరు, మేజర్‌న్యూస్:** మార్చి 14న చిత్రాడ(పిఠాపురం)లో నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలనీ తిరుపతి ఎంఎల్‌ఏ ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గూడూరు నియోజక వర్గ నాయకులు జనసేన పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖరరావు, గూడూరు నియోజకవర్గం పిఓసి కె.మోహన్, జనసేన నాయకులతో పార్టీ ఆవిర్భావ సభ కోసం సన్నాహక సమావేశాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగే పార్టీ ఆవిర్భావ సభకు కార్యకర్తలు పెద్ద యెత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయ కులుకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శేఖర్, వెంకట రమణ, కార్తీక్, సునీల్ కుమార్, గురుబాబు, ఉప్పు సాయికిరణ్ పాల్గున్నారు.



## లైన్‌మెన్ మురళి కృష్ణ ఆత్మహత్య

**ఓజిలి, మేజర్‌న్యూస్:** విద్యుత్ శాఖ సబ్ స్టేషన్‌లో విధుల్లో ఉన్న లైన్ మాన్ మురళి(53) ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన తిరుపతి జిల్లా ఓజిలి మండలం కురుగొండ సబ్‌స్టేషన్‌లో చోటుచేసుకుంది. గత కొంతకాలంగా మురళి లైన్‌మెన్‌గా విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్నాడు. సబ్‌స్టేషన్‌లో మంగళవారం విధులు నిర్వహిస్తున్న మురళికి విద్యుత్ శాఖ అధికారులు మురళికి ఫోన్ చేయడంతోఎంతసేపటికి ఫోన్‌లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చిన సిబ్బంది సబ్ స్టేషన్‌కు చేరుకున్నారు. అప్పటికే సబ్ స్టేషన్‌లో మురళి ఉరేసుకొని మృతి చెంది ఉన్నాడు. విద్యుత్ శాఖ అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆత్మహత్యగా కేసునమోదు చేసుకున్న పోలీసులు లైన్మెన్ మృతిపై ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. మురళి కృష్ణ నాయుడుపేట రాజగోపాలపురంలో నివాసం ఉన్నారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మురళి కృష్ణ మృతి పట్ల రాజకీయ నాయకులు, వ్యాపారాలు, స్నేహితులు, ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



## ఆటోలకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలో ఆటోలు నిలుపుదలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు ఆందోళన చేశారు. మంగళవారం ఉదయం పట్టణంలోని గడియార స్థంభం వద్ద ఆటో కార్మికులు నిరసన ప్రదర్శన చేశారు. నాయకులు మాట్లాడుతూ జీవో నెంబర్ 21.31. రద్దు చేయాలని వాహనమిత్ర సథకాన్ని అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఆర్‌ఎస్ 124నోటిఫికేషన్ 8 94 నోటిఫికేషన్ డ్రైవర్లకు ఉపాధి లేకుండా చేసే 2023 నూతన మోటారు యాక్ట్ చట్టం 106(1)(2)ను రద్దు చేయాలని పాసింజర్ వాహనాలపై ఫీజులను 30 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్‌తో కూడిన సంక్షేమ బోర్డుఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శశికుమార్, మండల కార్యదర్శి రమేష్, ఎఐటి యుసి నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఎంబెటి చంద్రయ్య, నారాయణ, కె.రాజా, ముని, శ్రీను, కృష్ణ అంకాయ, ఆటో కార్మికులు అరవింద్, దశయ్య, సాయి, కార్తీక్, గిరి, కృష్ణయ్య పాల్గొన్నారు.



## రోటరీచే పుట్టిన పిల్లలకు క్యాప్ టవల్స్ పంపిణీ

**గూడూరురూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు రోటరీ క్లబ్‌చే రోటరీ డిస్ట్రిక్ట్ 3160 గవర్నర్ రోటేరియన్ సిఏ సాధుగోపాలకృష్ణ చే అపుడే పుట్టిన పిల్లలకు క్యాప్ టవల్స్ పంపిణీ చేశారు. మంగళవారం అధికారిక పర్యటనకు వచ్చినగోపాలకృష్ణ ప్రాంతీయ ఆసుపత్రికి రోటరీ క్లబ్ అధ్యక్షులు రోటేరియన్ శ్రీధర్ రెడ్డి దాతృత్వం తో క్యాప్ టవల్స్ మరియు జిఎస్‌ఆర్ మునిసిపల్ ఉన్నత పాఠశాలకు సైబరాబాద్ రోటరీక్లబ్ అధ్యక్షులు రోటేరియన్ చదలవాడ మురళీధర్ దాతృత్వంతో 3 కంప్యూటర్లు బహుకరించారు. అల్లూరి ఆదిశేషారెడ్డి రోటరీ భవనంలో డిస్ట్రిక్ట్ గ్రాంట్‌తో రూపొందిన ఫిజియోథెరపీ సెంటర్ మరియు వీధి పేర్లు సైన్ బోర్డు పథకాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పిడీజీలు బొమ్మిరెడ్డి సురేంద్రారెడ్డి, మునిగిరేష్, ఎడిజి వాసుగౌడ్, సీనియర్ రొటేరెన్స్ దశరథ రామిరెడ్డి, మయూరి శ్యామ్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ రాంప్రసాద్, సురేష్ రెడ్డి, నాగ సునీల్, బాలకృష్ణంరాజు, రవీంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, మల్లు విజయ్ కుమార్ రెడ్డి, కిరణ్, రవికుమార్, బలరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం బీసీలకు పెద్దపీట

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేసిందని వెదురుకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం ఇనాం కొత్తూరు పంచాయతీలో బీసీ కార్పొరేషన్ రుణాల మంజూరు పై చర్చా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ బీసీలను ఆదుకోవడానికి కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కోనేరు చంగల్రాయిరెడ్డి, ఇనాం కొత్తూరు మాజీ సర్పంచ్ ఢిల్లీ రెడ్డి, బూత్ కన్వీనర్ ధర్మారెడ్డి, పోడు చేను బూత్ కన్వీనర్ హేమ శేఖర్ రెడ్డి, కుమార్ గుంట గ్రామ కమిటీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, టిడిపి నాయకులు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రశాంతంగా రాయితీ రుణాల ఇంటర్వ్యూలు : కమిషనర్ నరసింహ ప్రసాద్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక కార్యాలయంలో బీసీ, ఈబీసీ, కాపు కార్పొరేషన్ ద్వారా అందించనున్న రాయితీ రుణాల కోసం చేపట్టిన ఇంటర్వ్యూలు మొదటి రోజు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. కార్పొరేషన్ రాయితీ రుణాలు ఇంటర్వ్యూల కోసం నగరపాలక కార్యాలయంలో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టింది. మొదటిరోజు 824 మంది దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఇంటర్వ్యూల కోసం నగరపాలక కార్యాలయ ఆవరణలో ప్రత్యేక హెల్ప్ డెస్క్, పది ప్రత్యేక కౌంటర్లు, బ్యాంకర్లతో ప్రత్యేక టేబుల్లు ఏర్పాటు చేశారు. నగరపాలక పరిధిలోని 38 బ్యాంకు బ్రాంచీల అధికారులు, ప్రతినిధులు కార్యక్రమానికి విచ్చేసి లబ్ధిదారులతో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్పొరేషన్ రాయితీ రుణాల కోసం ఇదివరకే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు.. ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కాగా.. బ్యాంకర్లు దరఖాస్తుదారులతో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూల కార్యక్రమాన్ని కమిషనర్ పి నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్ పర్యవేక్షించారు. మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్లు ఆర్ చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి ఇంటర్వ్యూల నిర్వహణను పరిశీలించి సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో నగరపాలక అధికారులు పాల్గొన్నారు. నగరపాలక పరిధిలో 26 నుంచి 50 వార్డులు సంబంధించిన దరఖాస్తుదారులకు బుధవారం ఇంటర్వ్యూలు జరగనున్నాయి. 1-25 వార్డులకు సంబంధించి మంగళవారం హాజరుకాని వారు బుధవారం హాజరుకావచ్చని కమిషనర్ తెలిపారు.

# పరిశుభ్రతోనే స్వచ్ఛ తిరుపతికి ప్రత్యేక గుర్తింపు

**- ప్రజలతో పాటు కార్మికుల సంక్షేమం ముఖ్యం**
**- మనందరం ఒక కుటుంబం సమస్యలు ఉంటే నన్ను కలవండి : కమిషనర్ ఎన్.మౌర్య**





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షన్ లో తిరుపతి ఉన్నత స్థానం, ప్రత్యేక గుర్తింపు సాధించేందుకు నగర ప్రజలతో పాటు నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది కలసి కట్టుగా కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. తిరుపతి నగరంలో పచ్చదనం - పారిశుద్ధ్యం, స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఉత్తమ ర్యాంకు సాధించేందుకు చేయాల్సిన ప్రణాళికలపై తిరుపతి మహతి ఆడిటోరియంలో నగరపాలక సంస్థ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, సచివాలయ కార్యదర్శులతో మంగళవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పచ్చదనం - పరిశుభ్రత పెంచడంలో మీరు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ప్రజలతో మమేకమై వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తే మరిన్ని ఉత్తమ ఫలితాలు వస్తాయని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని, కుటుంబాలను వదిలి పెట్టి పనులు చేస్తున్నారని అన్నారు. ప్రజల సంక్షేమం ఎంత ముఖ్యమో నా కుటుంబ సభ్యులైన మీ సంక్షేమం అంతే ముఖ్యమన్నారు. మీ రక్షణ కోసం మేము ఆలోచించి ప్రత్యేక రక్షణ కవచాలు ఇచ్చామని వాటిని వినియోగించాలని అన్నారు. అంతేకాకుండా ఇన్సూరెన్స్ చేస్తున్నామని, ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నామని అన్నారు. నగరపాలక సంస్థ లోని ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు ఉన్నా మీ పై స్థాయి అధికారులతో పరిష్కారం కాని పక్షంలో నేరుగా నన్ను కలిస్తే తగు న్యాయం చేస్తాను అని హామీ ఇచ్చారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో తిరుపతి ఉత్తమ ర్యాంకు సాధించాలంటే అందరూ కలసి కట్టుగా పని చేయాలన్నారు. సచివాలయ కార్యదర్శులు అందరూ ప్రతి రోజూ విధులకు హాజరై ప్రజల సమస్యలను పరిష్కరించి మేమున్నాము అనో భరోసాను వారికి కలిగించాలన్నారు. మీ అందరికీ తోడుగా మేము న్నాం మీరు నగర శుభ్రతకు, పచ్చదనానికి పెద్ద పీట వేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్త శుద్ధి తో కృషి చేయాలని అన్నారు. తిరుపతి అంటేనే ప్రపంచంలోనే ఆధ్యాత్మిక క్షేత్రంగా ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. అటువంటి తిరుపతిని అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యతను మనకు దేవుడు ఇచ్చిన వరంగా భావించి పని చేయాలన్నారు. మనం అందరూ కలసి పనిచేస్తే స్వచ్ఛ సర్వేక్షణ్ దేశంలోనే ఉత్తమ ర్యాంకు సాధించడం ఖాయమన్నారు. ఆదిశగా అందరూ పని చేయాలని, ముఖ్యంగా అధికారులు కింది స్థాయి సిబ్బందితో కల సి మెలసి పనిచేయాలని పిలుపునిచ్చారు. నగరంలో సేకరించిన చెత్తను తూకివాకం ఉన్న ప్లాంటులో వివిధ రకాలుగా నిర్వహణ చేస్తు న్నామన్నారు. తూకివాకం వద్ద ఏర్పాటు చేసిన చెత్త నిర్వహణ కేంద్రా న్ని అందరూ సందర్శించాలని అన్నారు. తద్వారా ఇంటింటి వద్ద సేక రించి చెత్త ఎలా చేస్తున్నాం, దాని వలన కలిగే లాభాలు స్పష్టంగా తెలు స్తాయి అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు, ఏసిపిలు, సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు**

**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ. భీమారావు పేర్కొన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాదికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం చిత్తూరు రూరల్ మండలం,అనంత పురం గ్రామం నందు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం.ఎస్.భారతి, కర్మాగారాల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్, రామకృష్ణ రెడ్డి, కార్మిక అసిస్టెంట్ కమిషనర్ ఓంకార్, గ్రావిటా ఇండియా లిమిటెడ్ జి ఎం.టాటా శర్మతో కలసి హెల్మెట్లను పంపిణీ హెల్మెట్ వాడకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర హై కోర్టు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. హెల్మెట్ ధరించక పోవడంతో ఎక్కువ మంది ప్రమాదాల్లో మరణిస్తున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలలో 90 శాతం ద్విచక్ర వాహనం నడిపే వారి వల్ల ప్రమాదాలు జరుగుతున్నా యని తెలిపారు,ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రమాదలలో ఎవరైతే మరణిస్తున్నారో వారి ప్రాణాలే కాకుండా కుటుంబంలో వారిపై ఆధారపడి జీవిస్తున్న వారి జీవితాలను కాపాడవలసిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఒకసారి ఇంటి నుండి బయటికి వెళ్తే ఆ మనిషి తిరిగి వస్తారో రారో తెలియదని, అందువల్ల ఈ ప్రమాదాలు నివారించాలంటే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ద్విచక్రవాహనాలని నడపాలన్నారు.గ్రావిటా ఇండియా లిమిటెడ్ యాజమాన్యం వారి ఆధ్వర్యంలో ప్యాక్టరీలో పనిచేసే కార్మికుల, ఇతరులకు సుమారు 250 మందికి హెల్మెట్‌లు పంపిణీ చేశారు. సమావేశంలో గ్రావిటా ఇండియా లిమిటెడ్ సిబ్బంది పాల్గొన్నారు.





# మామిడి పంటల సస్యరక్షణ

**- జిల్లా ఉద్యాన శాఖ ఆధికారి మధుసూదన్ రెడ్డి**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** జిల్లాలో మామిడి పంటల సస్యరక్షణ ప్రత్యామ్నాయ పంటలపై ఆర్బీకే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా ఉద్యానఆధికారి మధుసూదన్ రెడ్డి తెలిపారు. చిత్తూరు జిల్లా నందు మాంగో భవన్ లో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉద్యాన పంటలకు సంబంధిత శాస్త్రవేత్తలతో కలిసి ఆర్బికే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ... మామిడి కొమ్మల కత్తిరింపు చేపట్టి తెగుళ్ళ, పురుగులను సమర్థవంతంగా అరికట్టవచ్చని, పక్వానికి వచ్చిన కాయలను వెంటనే దఫాలుగా కోయడం వల్ల నాణ్యమైన కాయలు అధిక దిగుబడి లభిస్తుందని తెలిపారు. మామిడి పంటకు సంబంధించి కవర్లను 50 శాతం రైతుతో రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మామిడిలో తేనె మంచు పురుగుకు సంబంధించి బూప్రోఫేజిన్ లేదా బూప్రోఫేజిన్ తో పాటు ఎసిఫేట్ ల మిశ్రమంతో నివారించవచ్చని, తామర పురుగులు నివారణకు పసుపు రంగు జిగురు అట్ట బుట్టలు చెట్లు అన్నింటికీ ఒకే విధంగా ఉంచడం వల్ల నివారించవచ్చని, పండు ఈగ నివారణకు ఎకరాకు 6 నుంచి 8 బుట్టలు వాడడం వల్ల పురుగులను నివారించవచ్చునన్నారు, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కవిత మాట్లాడుతూ మామిడిలో బూడిద తెగులుకు హెక్సా కొనజోల్ వాడ వల్ల నివారించవచ్చునని, మచ్చ, తెగులు నివారణకు తయోఫినెట్ మిథైల్ పిచికారి చేయడం వల్ల నివారించవచ్చన్నారు. శాస్త్రవేత్త డాక్టర్ మధుమతి మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలైన పామాయిల్, చింత, నిమ్మ సీతాఫలం, కోకో, అవకాడో వంటి పంటల గురించి శిక్షణా తరగతిలో వివరించారు.ఏపీ ఎంఐపి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ, డ్రిప్ స్ప్రింకర్ల వాడటం వల్ల ఉద్యాన పంటలు పండించి అధిక దిగుబడిని పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాకు సంబంధించిన ఆర్ బి కే సిబ్బంది పాల్గొన్నారు.

## లంచం తీసుకున్నానని ఆధారాలు ఉంటే బయట పెట్టాలి

**– చెవిరెడ్డికి సవాల్ విసిరిన పులివర్తి సుధా రెడ్డి..**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద టిడిపి నాయకురాలు స్థానిక శాసన సభ్యులు పులివర్తి నానిసతీమణిపులివర్తి సుధా రెడ్డి50 లక్షలు లంచం తీసుకున్నానని ఆరోపించడం కాదు ఆధారాలుంటే బయట పెట్టాలనిసోషల్ మీడియా వేది కగా నిరాధార ఆరోపణలు చేస్తూ దాగుడుమూతలు ఆడుతున్నావనిచాటుమాటు రాజకీయాలు మాను కోవాలని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో ఓడిపోయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విచక్షణ కోల్పోయి మితిమీరిన ఆరోపణలు చేస్తున్నారన్నారు. మహిళలపై నిందలువేయడం దారుణమని వ్యక్తిగత దూషణలు అబద్ధపు ఆరోపణల ద్వారారాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారన్నారు. రేపటి నుంచిరేపటినుంచిచెవిరెడ్డి అవినీతిపై పోరాటంప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. గౌస్ బాషా, మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాయల్, నాయకులు వి. రమేష్ రెడ్డి, కుమార్ రాజా రెడ్డి,గిరిధర్ రెడ్డి, సక్కూరి ధనుంజయ రెడ్డి, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,డిష్ గోపి నాథ్, కాపు వీధి సునీల్, రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి,తులసి రెడ్డి, ఉగ్రాణం గురునాథ్ రెడ్డి, మునిరత్నం రాయల్, మంగాపురం భాస్కర్, మన్సూర్, రాజారాయల్, టైలర్ శంకర్, కేకే మూర్తి, హుస్సేన్, హరి, బుజ్జి, గ్యాస్ నాగరాజ,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపంజాణి మండలంలో మూసివేత దిశగా పలు పాఠశాలలు

మొదటిపేజీ తరువాయి....

పోదాం, విద్యాప్రవేశం వంటి కార్యక్రమాలను మండల స్థాయిలో తూతూ మంత్రంగా నిర్వహించి కేవలం ఫోటోలకు మాత్రమే ఫోజులు ఇచ్చి ఆశించిన స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించుట జరగలేదని బాహాటంగా విమర్శలు వస్తున్నాయి. పెద్దపంజాణి మండలంలో కూరగాయల కొత్తపల్లి, నగిరెపల్లి, చీకల దిన్నేపల్లి, చెన్నారెడ్డి పల్లి, వలసపల్లి, చిన్న వెలగటూరుకంగాణం బండ గ్రామాలలో పాఠశాలలకు పిల్లలు హాజరు సరిగాలేక మూసివేతదిశగా ఉన్నాయని మండలంలో తీవ్రంగా చర్చించుకుంటున్నారు. విద్యాశాఖపై ప్రజా ప్రతినిధులు మండిపడినా పెద్దపంజాణి మండల విద్యాశాఖ అధికారులలో మార్పులేదనే విషయం స్పష్టంగా తెలుస్తోంది. విద్యార్థుల హాజరు సరిగాలేని గ్రామాలలో ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించలేకపోవడం, ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టినా మండల స్థాయిలో మండల విద్యాశాఖ అధికారులు కేవలం ఫోటోలకు మాత్రమే పరిమితమై ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించుట పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం కూడా కారణమని కూడా పలువురు విమర్శిస్తున్నారు.



## మాస్టర్ ప్లాన్ రోడ్లలో
## పార్కింగ్ వాహనాలు తొలగించండి : కమిషనర్ మౌర్య



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీ లెఫ్ట్‌ల వద్ద అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిష నర్ ఎన్.మౌర్య ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదుల మేరకు మంగళవారం ఉదయం 41, 35 వార్డుల్లో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునిక్రిష్ణ, ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కొత్తగా వేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లలో వాహనాలను నెలల తరబడి అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడం వలన రాకపోకలకు ఇబ్బందిగా ఉందని పలు పిర్యాదులు వచ్చాయని అన్నారు. పరిశీలించామని వెంటనే ఆ వాహనాలు తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అలాగే అక్కడక్కడ మురుగునీటి కాలువలు లీక్ అవుతున్నాయని వాటిని మరమ్మత్తులు చేయిస్తున్నమని అన్నారు. ఇండ్ల వద్ద కాలువల్లో చెత్త వేయడం వలన ఈ పరిస్థితి వస్తోందని, ప్రజలు చెత్తను మీ ఇండ్లకు వచ్చే మా సిబ్బందికి అందించి సహకరించాలని అన్నారు. కాలువలు శుభ్రంగా ఉంచాలని, కింద పేరుకు పోయిన మట్టిని కూడా జెసిబి ల సాయంతో తొలగించి శుభ్రంగా ఉంచాలని అన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.లు మధు, రమణ, శిల్ప, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, ఏసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

## విజ్ఞాన ప్రదర్శనలో విజయం విద్యార్థి ప్రతిభ
**- విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి**



చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్: చిత్తూరు నగరంలోని సుందరరాజపురంలో గల విజయం పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జి. భవ్యశ్రీకి ఫిబ్రవరి 28 తారీఖున అపోలా విశ్వవిద్యాలయం నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవంలో సమర్పించిన ప్రాజెక్టుకు జిల్లా స్థాయిలో రెండవ బహుమతి, నగదు రూ.3000 అందజేశారు. ఈ సందర్భంగా విజయం విద్యా సంస్థలు అధినేత డాక్టర్ తేజోమూర్తి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ శైలజాతేజోమూర్తి భవ్యశ్రీని అభినందించారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా పట్టుదలతో చదవాలన్నారు. శైలజాతేజోమూర్తి మాట్లాడుతూ భవ్యశ్రీ లాంటి ఒక విద్యార్థిని కాకుండా వందలలో ఇలాంటి విద్యార్థులు తయారవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ శ్రీదేవి విద్యార్థిని భవ్యశ్రీకి ఆశీస్సులతో పాటుగా శుభాకాంక్షలను తెలియజేశారు.

## ఘనంగా శ్రీ ప్రసన్న ఉబ్బమ్మ దేవర మహోత్సవం



**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్డు, దోబీ ఘాట్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ ప్రసన్న ఉబ్బమ్మ దేవర మహోత్సవము (ఉబ్బమ్మ జాతర)ను ఘనంగా నిర్వహించారు.కుప్పం పట్టణంలో వెలసిన ఉబ్బ గంగమ్మ దేవాలయం వద్ద రజక కులస్తుల ఆధ్వర్యంలో జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉబ్బ గంగమ్మ జాతర ప్రతి ఏటా అత్యంత వైభవంగా రజక కులస్తులు నిర్వహించడం జరుగుతోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారామ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు ,తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి గోపీనాథ్,తెలుగుదేశం పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు రాజ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్,మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్ తదితరులకు రజక కులస్తులు ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఏటా ఉబ్బ గంగమ్మ జాతర అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘాల నాయకులుసి ఆర్ మోహన్, పవన్ చంద్ర, కన్నన్, రవికుమార్, నరసింహులు, దయాకర్ మరియు రజక కులస్తులు పెద్ద సంఖ్యలో రజక కులస్తులు, కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడవి జంతువుల దాడుల్లో రైతన్నలు నష్టపోతున్నారు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో అటవీ పరిసర ప్రాంతాలలో గల రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్టు ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం తెలిపారు. అటవీ ప్రాంత సమీపాలలో వ్యవసాయ పొలాలపై తరచూ అటవీ మృగాలు దాడులు చేస్తున్నాయని, వీటి వల్ల పంట నష్టం వాటిల్లి, రైతులు నష్టపోతున్నట్టు తెలిపారు. బుధవారం ఆయన అటవీ శాఖ అధికారులతో కంగుంది గ్రామంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతన్నల కష్టాలను రైతు గ్రామాలలోని రైతుల పంట భూములపై అటవీ మృగాల దాడులను నివారించడానికి చర్యలు చేపట్టాలని అటవీశాఖ అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ , చిత్తూరు జిల్లా అటవీ శాఖ అధికారి భరణి, సంబంధిత అధికారులు, స్థానిక టిడిపి నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆధునిక యుగాన్ని ఆందోళనకు గురి చేస్తున్న సైబర్ క్రైమ్

- సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి
- ఆన్లైన్ లావాదేవీలకు దూరంగా ఉండండి
- హైటెక్ దోపిడీని అరికట్టేందుకు అధికారులు చర్యలు చేపండి
- చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** "సైబర్ క్రైమ్" ఆధునిక యుగాన్ని ఆందోళనకు గురి చేస్తోందని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు.సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ లావాదేవీలకు కూడా దూరంగా ఉండాలని తెలియజేశారు. సైబర్ నేరస్థులు మీ డబ్బు కంటే ముందు మీ మన సును హ్యాక్ చేస్తారని ఆయన హెచ్చరించారు. ఇటీ వల సైబర్ మోసాలు పెచ్చు మీరుతున్న నేపథ్యంలో, ఢిల్లీ పార్లమెంట్ సమావేశాలలో కూడా ఈ విషయం చర్చకు రావ డంతో మంగళవారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు ఢిల్లీలో స్పం దించారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో సైబర్ మోసాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికార యంత్రాం గాన్ని అప్రమత్తం చేశారు. సైబర్ క్రైమ్ మహమ్మారికి ఆజ్యం పోసే మానసిక ఉచ్చులు, హైటెక్ దోపిడీలు, డిజిటల్ మోసాలను బట్టబయలు చేయాలని సూచించారు. డిజిటల్ యుగంలో, సౌలభ్యం రాజుగా ఉన్న ఈ సమయంలో, సైబర్ నేరస్థులు ప్రతి దుర్బలత్వాన్ని ఉపయోగించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని,. ఆన్‌లైన్ షాపింగ్ నుండి బ్యాంకింగ్ వరకు, మన జీవితాలు సాంకేతికతతో లోతుగా ముడిపడి ఉందని తెలియజేశారు. ఇది సైబర్ మోసాన్ని ఎప్పుడూ ఉండే ముప్పుగా మారుస్తుందని చెప్పిన ఎంపీ. భారతదేశంలోనే, 1.5 మిలియన్లకు పైగా సైబర్ నేర కేసులు నమోదయ్యాయని వివరిం చారాయన..వీటిలో 60 శాతం ఆర్థిక మోసాలతో ముడిపడి ఉన్నాయని, అయినప్పటికీ, ఈ గణాం కాల వెనుక నిజమైన వ్యక్తులు కూడా ఉన్నారన్నారనీ ఉదహరిం చారు. భారతదేశం ఆర్థిక సైబర్ మోసాలకు నిలయంగా మారిందని అంతర్జాతీయంగా వెల్లడైన నేపథ్యంలో, 2023లోనే 1.13 మిలియన్ కేసులు నమోదైన విషయాన్ని భారత ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. దాదాపు 200,000 కేసులతో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని, ఆ తర్వాత మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, హర్యా నాలు ఉన్నాయని లోక్‌సభ ఇచ్చిన సమాధానంలో వెల్లడైం దని ఆయన తెలిపారు. డిజిటల్ స్కామ్‌లలో ప్రధా నంగా డబ్బు దొంగతనం జరుగుతుండగా, కొంత మంది బాధితులను లాభదాయకమైన ఉద్యోగ ఆఫర్ల ముసుగులో విదేశాలకు భౌతికంగా రవాణా చేస్తున్నారనీ, ఇది డిజిటల్ బానిసత్వం అని పిలువబడే భయంకరమైన వాస్తవమన్నారు.సైబర్ నేరస్థుల అధునాతనత ఆందోళనకరమైన స్థాయికి చేరుకుందని.,, అప్రమత్తత మన గొప్ప రక్షణగా మారిందన్నారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇం టర్‌ఫేస్ లావాదేవీలు ప్రధాన లక్ష్యంగా మారుతున్నందున, అవగా హన చాలా కీలకమన్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరంలో యూపిఐ మోసం కేసులు 95,000 దాటాయని, రికవరీ రేట్లు 2 శాతం నుండి 8 శాతం వరకు తక్కువగా ఉన్నాయని నివేదికలు సూచిస్తున్నాయన్నారు. డిజిటల్ యుద్ధభూమి నేరస్థులకు అనుకూ లంగా ఉందనీ, అయితే విజ్ఞతతో వ్యవహరిస్తే డిజిటల్ మోసాలను తిప్పి కొట్టగలమన్నాం అని ఎంపీ అన్నారు.

## ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రిలో...
## క్లిష్టమైన డెలివరీ విజయవంతం తల్లి బిడ్డ క్షేమం



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎమ్మెల్యే ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ నందు విలేకరుల సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా.ఆర్.సృజన - గైనకాలజిస్ట్ మాట్లాడుతూ, 44 సంవత్సరాలు వయసుగల మహిళ రక్తం గడ్డలు కట్టడం,బి.పి ఎక్కువ ఉండడంలాంటి వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతూ హాస్పిటల్ కు రావడం జరిగిందని. ఆమె రక్తపోటు అసాధారణంగా వున్నట్లు గుర్తించారు. మూడో నెలలో వేసినట్లు తెలిసింది.గర్భ సంచి వదులుగా ఉండటం వల్ల కొన్ని కుట్లు వేసి బిగుతుగా చేయవలసి వచ్చింది. గతంలో పలుమార్లు గర్భము నిలవకుండా పోయినట్లు కూడా గుర్తించామని తెలిపారు. రెండు సార్లు అబార్షన్ అయ్యి ఇలాంటి అనేక ఆరోగ్య సమస్యల వల్ల ఆమెకు దాదాపుగా 10 సంవత్సరాల నుండి సంతానం కలగలేదని ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రిలో హాస్పిటల్ లో అన్ని స్పెషలిటీస్ అందుబాటులో ఉండడం వల్ల అందరు నిపుణుల సహాయ సహకారాలతో అన్ని సమస్యలని అధిగ మించి ఇటువంటి క్లిష్టమైన కేసును విజయవంతంగా పూర్తి చేయగలిగామని తెలిపారు. డా.లతీష్ కుమార్ రెడ్డి నియోనాటాలజిస్ట్ మాట్లాడుతూ, తల్లి గర్భంలో ఉన్నపటినుండే సరైన పోషణ ఆక్సిజన్ అందకపోవడం వల్ల శిశువు పెరుగుదల చాలా తక్కువగా ఉండడం, పుట్టిన శిశువు 1.6 ఉండడం చేత శ్వాస తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడేదని వెంటిలేటర్ సపోర్ట్ ద్వారా శ్వాస అందించారు, శిశువు పేగుల్లో ఇన్ఫెక్షన్ ఉండడం రక్త స్రావం వల్ల తల్లి పాలు జీర్ణం చేసుకోలేకపోవడం, టోటల్ పేరెంటల్ న్యూట్రిషన్ సహాయంతో బేబీకి కావలసిన న్యూట్రిషన్ అందించాం. ఇన్ఫెక్షన్ ను కూడా ప్రభావంతంగా అరికట్టి, పాప పెరుగుదలకు కృషి చేశామని, కళ్ళకి వచ్చిన రెటినోపతి అనే సమస్యను కూడా సరైన సమయంలో గుర్తించి చికిత్స అందించడం జరిగింది. ఇప్పుడు బిడ్డ క్షేమంగా తల్లి సంరక్షణలో క్షేమంగా ఉంది. మంగళవారం డిశ్చార్జ్ చేస్తునందుకు సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు. తల్లి బిడ్డ విభాగంలో నర్సులు డాక్టర్ల సహకారంతో ఇది సాధ్యమైందని తెలిపారు. డా. వి. సునంద కుమార్ రెడ్డి, డైరెక్టర్, డెలివరీ ఎక్కడైనా జరుగవచ్చు, కానీ తల్లి లేదా పుట్టబోయే బిడ్డకు ప్రమాదం ఉంటే, అన్ని హాస్పిటల్స్‌లో చికిత్స అందించడం సాధ్యం కాదు. ఇలాంటి పరిస్థితుల్లో, కచ్చితంగా టెర్షియరీ కేర్ హాస్పిటల్ అవసరం అవుతుంది. కార్డియాలజీ, న్యూరాలజీ వంటి ప్రత్యేక వైద్య సహాయాలు కూడా అవసరమవుతాయి. ఇక్కడ ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో అన్ని వైద్య విభాగాలు అందుబాటులో ఉండడం, తల్లి-బిడ్డ విభాగంలో గైనకాలజిస్ట్, నియోనాటాలజిస్ట్, పీడియాట్రిషన్ వంటి వైద్యుల టీమ్ ఉండడం వల్లే ఇటువంటి విజయవంతమైన ఫలితాలు సాధ్యమవుతున్నాయి. డా. శ్రీధర్ ముని, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో పటిష్టమైన తల్లి-బిడ్డ విభాగం ఉంది. హై రిస్క్ ప్రెగ్నన్సీ మరియు కాంప్లికేటెడ్ కేసులకు, అన్ని స్పెషలిటీస్ ఒకే చోట అందుబాటులో ఉండడం వల్ల అత్యుత్తమ చికిత్స లభిస్తుందని తల్లికి లేదా బిడ్డకు ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని అరికట్టగలిగే కంప్లీట్ టీమ్ ఉందని అలాగే అందరికీ 4999/- ప్యాకేజీతో ప్రెగ్నన్సీ నుండి డెలివరీ వరకు సేవలు అందిస్తున్నాము. అదనంగా, 44000/- ప్యాకేజీతో డెలివరీకి కూడా అందిస్తున్నాం. ఈ అవకాశాన్ని సదుపాయాలని అందరు వినియోగించుకోగలరని పేర్కొన్నారు. డా.ఎస్.వి ప్రసాద్, మరో డైరెక్టర్, డా. అనంత్ పోజాల,పీడియాట్రిషన్ డా. పి. ప్రతిమ, చీఫ్ మెడికల్ సర్వీసెస్, కూడా ఈ విధానానికి సంబంధించిన తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## మల్లప్ప కొండపై సాంస్కృతిక కార్యక్రమాలు

**కుప్పం, మేజర్ న్యూస్:** గుడిపల్లి మండల పరిధిలో వెలసిన మల్లప్ప కొండపై బుధవారం నాడు సాయంత్రం 3 గంటల నుండి 8 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు కడా పీడి వికాస్ మరమ్మత్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కుప్పం నియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్న ప్రకటనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని కళలను ప్రోత్సహిస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు బైక్, కార్ రైసింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే స్థానికంగా లభ్యమయ్యే పలు రకాల వస్తువుల ప్రదర్శనశాలలను సైతం ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, విద్యార్థులు, యువత తరలి రావాలని సూచించారు.

## వినికిడి ప్రత్యేక పరీక్షలు .. అవగాహన సదస్సు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలోని రంగ మహల్ థియేటర్ వద్ద ఉన్న సాయిరాం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నందు సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యులు డాక్టర్ యుగంధర్ సమావేశం నిర్వహించి వినికిడి లోపం ఉన్న కొంతమంది రోగులకు చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మనిషికి పంచేద్రియాలలో చెవులు పని చేయకపోతే ఎంతటి ఇబ్బందులు ఎదురవుతాయో అనుభవిస్తున్న వ్యక్తులకే అర్థమవుతుందనారు. ఇప్పుడు ఉన్నటువంటి ఆధునాతన టెక్నాలజీలతో చెవిటితనాన్ని కూడా దూరం చేసే విధంగా పరికరాలు లభ్యమవుతున్నాయి. చెవిలోపల సమస్య ఉన్నప్పుడు సొంత ప్రయోగాలకు పోకుండా వెంటనే డాక్టర్లను సంప్రదిస్తే ఫలితం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### 10వ తేదీ లోపు చర్చలకు పిలిస్తే సరే..

## లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాకు సిద్ధం




**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని గంగవరం మండలం కేంద్రం నందు ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి మాట్లాడారు.. గత వైసిపి ప్రభుత్వంలో అంగన్వాడీ సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు చేస్తుంటే టిడిపి ప్రభుత్వం మేమున్నాము మమ్మల్ని గెలిపించండి మీ సమస్యలు పరిష్కారం చేస్తామని భరోసా ఇచ్చారు. ఆమాటలు నమ్మి మేమందరం కూడా తెలుగుదేశం ప్రభుత్వం అనుబంధమైన జనసేన బిజెపి ప్రభుత్వాలను నమ్మి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడం జరిగింది. కానీ అధికారం చేపట్టి తొమ్మిది నెలలు కావస్తున్నా ఇప్పటివరకు అంగన్వాడీ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం పూనుకోలేదు అందువలన మేము ఈ నెల 10వ తేదీ విజయవాడ నందు మహా ధర్నాకు పిలుపును ఇస్తున్నామన్నారు. 10వ తేదీ లోపల మా అంగన్వాడీలను కూటమి ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరిస్తామంటే సరే, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా మహా ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## పూతలపట్టు లోఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ తనిఖీ

**పూతలపట్టు మేజర్‌న్యూస్:**



ఉదయం 11 గంటలకు స్టేట్ ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి, తమ సిబ్బందితో బాటు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, అంగన్ వాడి స్కూల్, బియ్యం గూడన్, రేషన్ దుకాణలు సందర్శించి తనికీ చేసారు వీరి వెంట ఎంఆర్ఓ గుర్రప్ప, రెవిన్యూ సిబ్బంది సోషల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు. డాక్టర్ ప్రియాంక ఎంబిబిఎస్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ మూర్తి కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ వారిని సాదరంగా ఆహ్వానించారు. గర్భవతులకు, బాలింతలకు అందే పోషకాహారం, వాటి పరిమాణం గురించి ఆశా కార్య కర్తలకు తెలియ చేసారు. తదుపరి డాక్టర్ ప్రియాంక ఎంబిబిఎస్, శ్రీనివాస్ మూర్తి కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ వారు చైర్మన్‌ని ఘనంగా సన్మానించారు అలాగే అందరితో కలిసి గ్రూప్ ఫోటో తీసుకున్నారు.

## అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులు సాధించండి

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:**



పదవ తరగతి పరీక్షలు బాగా వ్రాసి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులు కావాలని టిడిపి మండల అధ్యక్షులు తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సొంత నిధులతో కొనుగోలు చేసిన పరీక్ష సమగ్రని మండలంలోని 9 ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన పదవ తరగతి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బిందు మాధవి ,మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, కోర హరి ప్రసాద్ నాయుడు, లెక్కల సురేంద్ర నాయుడు, బండి విజయ్ కుమార్ రెడ్డి, అక్క దేవరాజులు, వెంకటేష్ నాయుడు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం నేత గుమ్మడిపూడి దశరచారికి పరామర్శ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**



శ్రీకాళహస్తి పట్టణం తెలుగు దేశం పార్టీ బీసీ నాయకుడు గుమ్మడిపూడి దసరదాచారి అనారోగ్యంతో తిరుపతిలో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నరు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ బడ్జెట్ ప్రజా ఆమోదమైనది

**- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్ కుమార్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం 2025- 2026 వార్షిక బడ్జెట్‌కు సంబంధించి రూ. 3.22 లక్షల కోట్లతో ప్రజామోదమైన ప్రజారంజకమైన బడ్జెట్ను ప్రవేశపె ట్టిందని, ఇలాంటి బడ్జెట్ పై వైకాపా నాయకులు విమ ర్శలు చేయడం విడ్డూరంగా ఉందని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కే వరుణ్ కుమార్ విమర్శిం చారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో విలేకరులతో మాట్లాడాతూ గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం అప్పులను తీరుస్తూ ఆదాయాన్ని పెంచుతూ అభివృద్ధి, సంక్షేమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ గొప్పగా 3.22 లక్షల కోట్లతో బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం గొప్ప విషయం అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో 2023-24 ప్రవేశ పెట్టిన బడ్జెట్ తో పోలిస్తే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ ఉన్నతంగా ఉందని, అన్ని రంగాలకు అవసరమైన మేర గత ప్రభుత్వం కంటే ఎక్కువ కేటాయింపులు చేసిందన్నారు. ప్రధానంగా గత వైకాపా ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ రంగాలకు 10,214 కోట్లు కేటాయించగా.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం 14,182 కోట్లు కేటాయించిందన్నారు, గ్రామీణాభివృద్ధికి గత ప్రభుత్వం 15, 000 కోట్లు కేటాయించగా ప్రస్తుత ప్రభుత్వం 18 వేల కోట్ల కేటాయించిందని, సాగునీటిపారుదల, వరద నియంత్రణకు గత ప్రభుత్వం 8,300 కోట్లు కేటాయించగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం 18 వేల కోట్ల కేటాయించిందన్నారు. పరిశ్రమల కోసం గత ప్రభుత్వం 88 కోట్ల కేటాయించగా.. అభివృద్ధి కాంక్షించే కూటమి ప్రభుత్వం రూ. 3,186 కొత్త కేటాయించింది అన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు గత ప్రభుత్వం 14,000 కోట్లు కేటాయించగా, కూటమి ప్రభుత్వం 19,264 కోట్లు కేటాయించిందన్నారు. సంక్షేమ శాఖల కోసం గత ప్రభుత్వం 36 వేల కోట్ల కేటాయించగా.. కూటమి ప్రభుత్వం 52,812 కోట్లు కేటాయించిందన్నారు. రాష్ట్రంలో ప్రధాన శాఖలకు చేపట్టిన కేటాయింపులు తెదేపా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. 2014-2019 మధ్య రాష్ట్రాన్ని ఆర్థికంగా మంచి స్థితిలో ఉంచిగా.. 2019-24 ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు. గత ప్రభుత్వం ప్రతి బడ్జెట్లోను అంచనాల కంటే తక్కువగా వ్యయం చేయగా.. కూటమి ప్రభుత్వం అంచనాలు మించి వ్యయం చేసిందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ముందుకెళుతుందని, ఇందుకు తగ్గట్లే బడ్జెట్లో కేటాయింపులు చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటికే దీపం-2 విజయవంతంగా అమలు చేస్తున్నామని, చేనేత కార్మికులకు జీఎస్టీ రద్దు చేశామని, గీత కార్మికులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించామని, రోడ్లన్నీ గుంతలు లేకుండా బాగు చేశామని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశామని, రాజముద్రతో పట్టా పాస్ బుక్ లో అందిస్తున్నామన్నారు. ఇలా అన్ని రంగాల్లో 9 నెలల్లోనే విజయవంతంగా కూటమి ప్రభుత్వం దూసుకెళుతుందని.. విజయాలను చూసి ఓర్వలేక వైకాపా నాయకులు అనవసర విమర్శలు చేస్తున్నారన్నారు. వైకాపా నాయకులకు చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్ పై బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ చేశారు. విలేకరుల సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ సుబ్రి, మాజీ కార్పొరేటర్ శంకర్, బీసీ నాయకులు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.




## స్పోర్ట్స్‌లో అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**- కోచ్ ఎస్.కె. అబ్దుల్ జలీల్**

**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు స్పోర్ట్స్ నందు మంచి అవకాశాలు ఉన్నాయని, కావున వీటిని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకొని ఎదగాలని కోచ్ ఎస్.కె. అబ్దుల్ జలీల్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ క్యారమ్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అండ్ రెఫరీ పానెల్ కోచ్ ఎస్.కె. అబ్దుల్ జలీల్, డాక్టర్ సాజిద ఆహ్వానం మేరకు మంగళవారం ఉదయం మల్టీ స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియం నందు ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అపుస్మా), ఆర్కే గ్రూప్ అఫ్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ తరపున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 27వ ఆల్ ఇండియా పోస్టల్ క్యారమ్స్ టోర్నమెంట్ 2024 -25 గురించి పిల్లల్ని ఉద్దేశించి జలీల్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భవిష్యత్తు ప్రణాళికలు, స్పోర్ట్స్ నందు పిల్లలకు గల అవకాశాల గురించి తెలియజేశారు. భవిష్యత్తులో స్కూల్ తరపునుంచి కూడా ఇలాంటి కార్యక్రమాలు చేస్తామని, తన ప్రణాళికలో భాగంగా తెలిజేశారు. ఆర్కే గ్రూప్ అఫ్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్.తాతి రెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 27వ ఆల్ ఇండియా పోస్టల్ క్యారమ్స్ టోర్నమెంట్‌ను విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల నందు ఆసక్తి కనబర్చి, క్రీడలలో మంచి ప్రతిభ కనబరిస్తే వారికి మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.తాతి రెడ్డి రామకృష్ణారెడ్డి, అనగని రెడ్డప్ప, రవిచంద్ర బాబు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రానున్న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపంజాణి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేయనున్నట్లు, పెద్దపంజాణి పోలీసులు, ఉపాధ్యాయులు తెలిపారు.

## కాణిపాకం గణనాధుని సేవలో మాజీ మంత్రి రోజా



**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్ కె రోజా మంగళవారం ఉదయం దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్ధం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద, ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, వేదపండితులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులచే అశ్వరచన చేసిన తరువాత ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి చేతులు చేతులు మీదగా చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రాలు,అందజేశారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం ఆలయ ట్రస్టు బోర్డు మాజీ ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**- ఏఎస్ఐ చంద్రబాబు**



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనదారులు అందరూ తప్ప నిసరిగా హెల్మెట్ ధరించాలని ఏఎస్ఐ చంద్ర బాబు అన్నారు. మండల పోలీస్ స్టేషన్ ఎదురు గా మదనపల్లి -పలమనేరు రహదారిపై వెళ్తున్న పలు ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు రోడ్డు నియమాలను పాటించకుండా అతివేగంగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వలన ప్రమాదం నుండి బయటపడవచ్చని అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ వినియోగించాలని లేకుంటే అధిక మొత్తంలో జరిమానాలు తప్పవని ఏఎస్ఐ హెచ్చరించారు.

## కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లి పరిధిలోని చిన్న కొండా మారి సమీపంలో గల విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు స్వామి అమ్మవార్లకు అభిషేకాలు అలంకరణ గావించారు. పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి అమ్మవార్ల పూజారి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణ దాత మనోహర్ ఆధ్వర్యంలో కాశీ విశ్వేశ్వర స్వామి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పేపర్ - 1కు 32,467 మంది విద్యార్థులు హాజరు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పబ్లిక్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయని, పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 32,467 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్.ఐ. ఓ జీ.వి.ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 86 జనరల్, 15 వొకేషనల్ కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంగ్లీష్ పేపర్-1 పరీక్ష జరిగింది. ఈ పరీక్షకు జనరల్ 31,900 మంది, ఒకేషనల్లో 1,394 మంది మొత్తం 33,294 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా జనరల్లో 732 , ఒకేషనల్లో 95 మంది, మొత్తం 827 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో త్రాగు నీటి వసతి, పోలీసు బందోబస్తు, మెడికల్ క్యాంపు, సీసీ కెమెరాల ఏర్పాటుతో పర్యవేక్షణ, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు వీలుగా బస్సుల సౌకర్యం కల్పించామని ఆర్.ఐ. ఓ ఆ ప్రకటనలో తెలిపారు.

## తాగునీరు సౌకర్యం కల్పించిన జిజేఎం ట్రస్ట్ చైర్మన్



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలో రాంబద్రాపురం గ్రామపంచాయతీ నందు ముట్టుకూరుపల్లి గ్రామంలో నూతనంగా త్రాగునీటి బోరు ట్రస్ట్ అధినేత గురజాల చెన్నకేశవులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చెన్నకేశవ నాయుడు మాట్లాడుతూ ముట్టుకూరు గ్రామ ప్రజలకు త్రాగు నీరు చాలా ఇబ్బందిగా ఉండటంతో తాగునీటి సమస్యను తమ దృష్టికి రావడంతో జిజేఎం ట్రస్టు ద్వారా నూతనంగా బోరు సౌకర్యం కల్పించడం జరిగింది. రాబోయే వేసవికాలంలో ప్రజలు త్రాగునీటి సమస్య ఎదురుకాకుండా చూడాలనేదే తమ ధ్యేయమని గురజాల చెన్నకేశవులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల హేమాద్రి నాయుడు, ఉప సర్పంచ్ సరళ,వెంకటేష్ యాదవ్,గ్రామస్తులు సాంబశివ నాయుడు,ఈశ్వర్ నాయుడు, రమేష్ బాబు, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడే చదివితే ఉత్తమ ఫలితాలు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు 04సీటీఆర్29

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: నియోజకవర్గం పదవ తరగతి విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడితే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చునని సంఘ సేవకులు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ వై. కోటేశ్వర బాబు అన్నారు. మంగళవారం మండలంలో బండారుపల్లి, మునగల పాలెం, ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే 83 మంది విద్యార్థిని, విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుల ద్వారానే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి, విద్యార్థిని రానున్న పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల్ కుమార్, మునగల పాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ వేలు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పీజీ సెట్ ను రద్దు చేయండి



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** ఏపీపీజీ సెట్ పరీక్షను రద్దు చేయాలంటూ ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వానికి సూచించారు. పీజీ సెట్‌ను రద్దు చేయాలంటూ స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. పీజీ సెట్ వల్ల ఆయా యూనివర్సిటీలకు స్వయం ప్రతిపత్తి తగ్గిపోయి అడ్మిషన్లు పడిపోయే ప్రమాదం ఉందని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు చుట్టు గురవయ్య ఆందోళన వ్యక్తం చేశారు. పీజీ సెట్ నిర్వహణను ఆయా యూనివర్సిటీలకే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఫలితంగా అడ్మిషన్లు పెరగడమే కాకుండా పేదలు సైతం ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం ఉంటుందన్నారు. డేవిడ్, ప్రవల్లిక, కావ్య, ప్రియాంక, యామిని పాల్గొన్నారు.

## ఎండీఎం నిర్వాహకులు పొట్ట కొట్టొద్దు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ఏఎంపుత్తూరు నుంచి మధ్యాహ్న భోజనం పథకాన్ని నిర్వహిస్తున్న డ్వాక్రా మహిళలు పొట్ట కొట్టొద్దని సిఐటియు నాయకులు సూచించారు. బాధిత డ్వాక్రా మహిళలతో కలిసి స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద మంగళవారం సిఐటియు నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పెనగడం గురవయ్య మాట్లాడుతూ ఏఎంపుత్తూరు వేదికగా 20 మంది డ్వాక్రా మహిళలు పట్టణవ్యాప్తంగా 14 ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలకు మధ్యాహ్న భోజనాన్ని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. 2015లో అప్పటి మంత్రిగా ఉన్న బొజ్జల గోపలకృష్ణారెడ్డి వీరిని సిఫార్సు చేసినట్లు గుర్తు చేశారు. అయితే గత పదేళ్లుగా ఎలాంటి రాజీలేకుండా ఎండీఎం నిర్వహిస్తున్న డ్వాక్రా మహిళల పొట్ట కొట్టేందుకు శ్రీకాళహస్తి విద్యాశాఖలో పని చేస్తున్న ఎంఈవో స్థాయి వ్యక్తి కుట్ర చేస్తున్నాడంటూ ఆరోపించారు. మామూళ్లు కోసమే ఇదంతానంటూ మండిపడ్డారు. డీఈవో స్పందించి ఆయనపై విచారణ జరపాలన్నారు. డ్వాక్రా మహిళలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు గంధం మణి, చుట్టు గురవయ్య, వెలివేంద్రం, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రుణాలకు ఇంటర్వ్యూలు

**నాయుడు పేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలోని అంబేద్కర్ భవనంలో బీసీ కార్పొరేషన్‌కు సంబంధించిన రుణాల ఇంటర్వ్యూలను నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లా తెలియజేశారు. ఆన్‌లైన్ ద్వారా 558 దరఖాస్తులు రావడం జరిగిందని ఈ ఇంటర్వ్యూలకు 342 మంది హాజరవడం జరిగిందని.వారందరికి బ్యాంకర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలియజేశారు. జరుగుతున్న ఇంటర్వ్యూలకు లబ్ధిదారులు అధిక సంఖ్యలు హాజరయ్యారని తెలిపారు. ఇంటర్వ్యూల అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడుతామని కమిషనర్ తెలిపారు.



## విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించండి

**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి**



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధనతోపాటు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం పెనుమూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన తయారీని ఆయన ఆకస్మిక దానికి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నదని, అందుకు తగిన విధంగా విద్యా ఫలితాలు ఉండాలన్నారు. పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసి విద్యార్థినీ, విద్యార్థులలో పౌష్టికాహారలోపం లేకుండా ఉండేలా మధ్యాహ్న భోజనంలో ప్రతీ రోజు పౌష్టికాహారంతో ప్రత్యేక మెనూను ప్రభుత్వం అమలు చేస్తున్నదని, నిర్దేశించిన మెనూను ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. పౌర సరఫరాల శాఖ ద్వారా పొందే బియ్యం నాణ్యతను పరిశీలించి, రాష్ట్ర ప్రభుత్వం రేషన్, స్కూల్స్, ఐ సి డి ఎస్ లకు నాణ్యమైన బియ్యం ను అందజేస్తుందని, ఇంట్లో అన్నం వండేటప్పుడు గంజి వంచవద్దని అత్తెసరు పద్దతిలో అన్నం వండుకోవాలని, ఇలా చేయడం వల్ల ఆహారంలోని పౌష్టికత పుష్కలంగా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన పౌష్టిక ఆహారం మంచి రుచికరంగా ఉంటుందని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తినాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమములో డీఎస్ఓ శంకరన్, డిఎం సివిల్ సప్లై బాలకృష్ణ,జిల్లా విద్యాశాఖాధి కారి వరలక్ష్మి,ఐ సి డి ఎస్ అధికారి వెంకటేశ్వరి , సాంఘీక, వెనుకబడిన సంక్షేమ శాఖ డి డి లు చెన్నయ్య, రబ్బానీ భాషా పెనుమూరు మండల తహసిల్దార్ శ్రవణ్ కుమార్, విద్యాశాఖ అధికారి రాజేంద్రన్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**యాదమరి, మేజర్‌న్యూస్:** ఆశా వర్కర్లు పదవీ విరమణ అనంతరం సుమారు ఒక లక్ష 50 వేల రూపాయలను ఆశా కార్యకర్తలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. దీంతో యాదమరి మండలంలోని ఆశా కార్యకర్తలు సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలతో పాటు పూతలపట్టు నియోజకవర్గం, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లేరు అమర్నాథ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశా కార్యకర్తలకు వరాల జల్లులు కురిపించడంతో మంగళవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి సెలవులు లేకుండా విధులు నిర్వహించి నెలకు ఇచ్చే పారితోషకంతో సేవలందించే ఆశా కార్యకర్తలను గుర్తించిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తమకు కూడా లబ్ధి చేకూరేలా ప్రకటన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆరు నెలలపాటు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, ఆశా కార్యకర్తల వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంపు, పదవీ విరమణ సమయంలో ఒకటిన్నర లక్షల రూపాయలు గ్రాట్యూటీ ప్రకటించడం ఎంతో ఆనందకరమన్నారు. రాష్ట్రంలోని ఆశా కార్యకర్తలు అందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటామని చెప్పారు.

## గెలిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు శుభాకాంక్షలు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం తరపున పోటీ చేసి గెలుపొందిన కృష్ణ, గుంటూరు ఎమ్మెల్సీ అబ్యర్థులకు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటీల సురేంద్రకుమార్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం చిత్తూరు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేంద్రకుమార్‌తో పాటు జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, జిల్లా క్రిష్టియన్ సెల్ అద్యక్షులు మేషాక్, జిల్లా వాణిజ్య విభాగం కార్యానిర్వాహ కార్యదర్శి గోపాల్‌లు మాట్లాడుతూ గత ఎనిమిది నెలలుగా కూటమి ప్రభుత్వం చేస్తున్న పాలనకు ప్రజారంజకమైన గుర్తింపుగా ఎమ్మెల్సీ అభ్యర్థులను పట్టభద్రులు పట్టం కట్టారన్నారు. గత వైకాపా పాలనలో విద్యా ఇతర రంగాలతో సైతం రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా నిర్వీర్యె మయినదన్నారు. టీడీపీ హయాంలో వివిధ రంగాలలో కూటమి ప్రభుత్వం రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు వెళ్తుందని అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వ పాలనపై ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా కూడా ఓటర్లు మాత్రం వైకాపా అభ్యర్థులను ఓడించారన్నారు. టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఓటర్లు ఆకర్షితులై సంపూర్ణ మద్దతు తెలిపి గెలిపించారన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి మరొకరికి తీవ్ర గాయాలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కొల్లగుంట చెక్‌పోస్ట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు చెందిన సంఘటన మంగళవారం తెల్లవారు జామున జరిగింది. మండలంలోని శ్రావణ్ కుమార్, చెన్నకేశవులు కలిసి ద్విచక్ర వాహనంపై పల్లిపట్టు తిరిగి వస్తుండగా మార్గమధ్యలో కొల్లా కుంట చెక్‌పోస్ట్ వద్ద వెనుక నుంచి యాక్టివాహను ఢీకొనడంతో ఈ ప్రమాదంలో శ్రావణ్ కుమార్ డివైడర్ పై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరొక వ్యక్తి చెన్నకేశవులు తీవ్రగా గాయపడి ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొంది మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతి చెందిన శ్రావణ్ కుమార్‌కు ఐదు నెలల క్రితం వివాహమైంది. అతని భార్య రోహిణి గర్భవతి, శ్రావణ్ కుమార్ తండ్రి ఈశ్వర చారి ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ గోవిందస్వామి కేసు నమోదు చేసి దర్యాప్ చేసినట్లు ఆయన తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**నాయుడు పేట, మేజర్‌న్యూస్:** ఆశా వర్కర్లు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురష్కరించుకుని కొనినాయుడుపేట తుమ్మూరు ఎల్ ఏ సాగరం యుపిహెచ్‌సిలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సుజాత అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శ్రామిక మహిళ జిల్లా కార్యదర్శి లక్ష్మీ పాల్గొని ఆమె మాట్లాడు మహిళా కార్మికులుగా ఎంతోమంది మహిళలు కష్టం చేస్తున్నారని వారికి పాలకులు హక్కులు చట్టాలు స్వేచ్ఛ అన్ని కాకితాలకే పరిమితం అయ్యాయని , మహిళ కష్టం అంతా ఇంతా కాదని వంటింట్లో అన్ని పనులు చేసుకుని వండుకొని బతుకుదురుకై ఉద్యోగానికి కూలి పనులకు పోతేనే పూటకడిసే కష్టతరంగా ఉందని మహిళా కార్మికులకు పూర్తి స్వేచ్ఛ పూర్తి స్వతంత్రం రాలేదని మహిళలపై దాడులు ఎక్కువవుతున్నాయని మహిళా కార్మికులు ఆశా వర్కర్లకు ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం 8వ తేదీన వారి కష్టాన్ని గుర్తించి కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేసిన రోజు వారికి పూర్తి స్వతంత్రం వస్తుందని హామీ అన్నారు. డాక్టర్ షఫీ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ఆశా వర్కర్ల పట్ల మంచి అభిప్రాయం ఉందని మీ సమస్యలను కూడా పరిష్కరిస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు , సిఐటియు నాయకులు శివకవి ముకుందా, రోజా, అప్సనా, భాగ్యమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

## నాటు సారా విక్రయాలు చట్ట వ్యతిరేకం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ చిత్తూరు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇనెస్పెక్టర్, సిబ్బంది మండలంలోని బతనయ్యస్ టి కాలని గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించాంరు. గ్రామంలో అక్రమ నాటు సారాయి తయారీ విధానాన్ని, నాటుసారా తాగువారిని పూర్తిగా నిర్మూలించే దిశగా అడుగులు వేయుటకు ఈ కార్యక్రమాలను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ లావణ్య. శ్రీకాళహస్తి, కె భాస్కర్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు హరి కుమార్, మునికనన్, త్రిపురురేంద్రుడు, వెంకట సుబ్బయ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వీఆర్వో, స్కూల్ హెడ్ మాస్టర్, తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాల జూనియర్ అసిస్టెంట్

# సాయికుమార్‌పై సీఎంకి ఫిర్యాదు

(మొదటిపేజీ తరువాయి)

పుత్రమద్ది గ్రామ పంచాయతీ పరిధిలోని కురప్పల్లి గ్రామంలో స్థిర నివాసం ఉన్న లేట్ యం.అన్నా మలై కుమారుడు యం.మునస్వామి(65)అనారోగ్యం కారణంగా 2018 జూన్ 22వతేది శుక్రవారం సాయంత్రం 6.47 గంటలకు చిత్తూరు జిల్లా ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఔట్ పేషింట్ యం/ఎఫ్ ఓపి నెంబరు 2018062264 రసీదును ధృవీ కరించినట్లు బాధితుడు యం.మునస్వామి స్వయానా సోదరుడు యం.సుధాకర్ తెలిపా రు. చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్య శాలలో ధృవీకరించిన ఔట్ పేషింట్ రశీదు ప్రస్తుతం ఇంట్లో కనిపించడం లేదు.జిరాక్స్ కాపీ ఉంది. యం.మునస్వామి భార్య యం.సులోచనమ్మ కూడా 2022 జులై 24 వతేది అనారోగ్యం కారణంగా మృతి చెందిం ది. ఈ దంపతులకు సంతానం లేదు. నేనే వారసుడిగా ఉంటూ వారి కుటుంబాన్ని పోషిం చాను. అయితే ప్రభుత్వం మంజూరు చేసే యన్ టి ఆర్ శాశ్వత గృహ నిర్మాణ పథకం ద్వారా పక్కా ఇళ్లు మంజూరు చేసుకోవడానికి మునస్వామి మరణ ధృవీకరణ పత్రం అవస రం ఉంది. అందుకు చిత్తూరు జిల్లా వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ప్రధాన వైద్యశాల అరిపాలన భవనంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఇరముని సాయి కుమార్‌ను మునస్వామి మరణ ధృవీకరణ పత్రం మంజూరు చేయాలని సంప్రదించాను. ఓరిజనల్ ఔట్ పేషింట్ రశీదు లేదన్న విష యాన్ని అదునుగా తీసుకున్న జూనియర్ అసిస్టెంట్ ఇరముని సాయికుమార్ యం. మునస్వామి మరణ ధృవీకరణ పత్రం మంజూ రు చేయాలంటే 50వేలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాడు. నేను చాలా నిరుపేద కుటుంబానికి చెందిన వాడను నేను 50 వేలు రూపాయలు ఇచ్చికొనే స్థోమతి లేదని 2025 ఫిబ్రవరి24 వతేది సోమవారం సాయంత్రం 4గంటలకు బతిమాలిన జూని యర్ అసిస్టెంట్ మద్యం చేవించి నన్ను అసభ్య కరంగా ప్రవర్తించి నాపై దౌర్జన్యం చేసి నా మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడి మానసికంగా వేధించడమే కాకుండా నీకు దిక్కున్న చోట చెప్పుకొమని చెప్పుతున్నాడని బాధితుడు యం.సుధాకర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. గత ఆరు నెలలుగా మరణ ధృవీ రణ పత్రం కోసం ఆఫీసు చుట్టూ ప్రదర్శన చేస్తున్నానని జూనియర్ అసిస్టెంట్ ఏమాత్రం పట్టించు కోలేదని బాధితుడు యం.సుధాకర్ ఆందోళన చెందుతున్నాడు. మునస్వామి ఆధార్ కార్డు నెంబరు: 676935425958, మునస్వామి భార్య యం.సులోచనమ్మ ఆధార్ కార్డునెంబరు:401919207733, రేషన్‌కార్డు నెంబరు:2801840220 వంటివి ఉన్నాయని బాధితుడు సుధాకర్ పేర్కొన్నారు. మరణ ధృవీ కరణ పత్రం మంజూరు చేయడానికి 50 వేలు రూపాయలు డిమాండ్ చేసిన జూనియర్ అసిస్టెంట్ ఇరమునిసాయికుమార్‌పై రాష్ట్ర ముఖ్యమంత్రికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు బాధితుడు యం.సుధాకర్ తెలిపారు. కావున ఇప్పటికైనా కలెక్టర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో జూనియార్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఇరముని సాయి కుమార్ పై సమగ్ర మైన విచారణ జరిపి తగుచర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని బాధితుడు యం.సుధాకర్ కోరుతున్నాడు. ఇది ఇలా ఉండగా జనన, మరణ, ధృవీకరణ పాత్రల తో పాటు వైద్యసిబ్బంది సైతం ఫైళ్లు పెట్టాలం టే వేలరూపాయలు ఇస్తేనే ఫైళ్లు దులపాతరని సర్వత్రా విమర్శలు వెల్లువెతున్నాయి. సదరన్ ధృవీకరణ పత్రాలు అనర్హులు నుంచి శాతాన్ని బట్టి రూ.5లు నుంచి రూ.20వేలు వరకు వసూళ్ళు చేసుకొని సదరన్ ధృవీకరణ పత్రా లు మంజూరు చేస్తున్నట్లు సమాచారం. జూనియర్ అసిస్టెంట్ ప్రతి రోజు విధినిర్వహ ణంలో మద్యం చేవించి విధులు నిర్వహిస్తున్న ట్లు తెలిసింది. జిల్లా వైద్యవిధాన పరిషత్ జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల పరిపాలన భవనం లో జూనియర్ అసిస్టెంట్‌దే హవా నడుస్తోం దని పేర్లు చెప్పడానికి ఇష్టపడని వైద్య సిబ్బం ది చెపుతున్నారు. వైద్య సిబందిని దురుసగా ప్రవతించడం అతనికి దేవుడు ఇచ్చిన వరమని కొందురు వైద్య సిబ్బంది వాపోతున్నారు. కాబట్టి జిల్లా ఉన్నత అధికార్లు జూనియర్ అసిస్టెంట్‌పై సమగ్ర మైన విచారణ జరిపి తగుచర్యలు తీసుకోవాలని పలువు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అభివృద్ధిబాటలో నాయుడుపేట మున్సిపాలిటీ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్నన నాయుడుపేట మున్సిపాలిటీ జిల్లాలోని నెంబర్ వన్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నాయుడుపేట పట్టణాన్ని జిల్లాలోని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దాలని ఆదర్శంగా నిలిచేందుకు అడుగులు వేస్తున్నారు నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లా.దీనికి తోడు వినూతనంగా కార్యక్రమాలు చేపడుతూ స్వచ్ఛ ఆంధ్ర నాయుడుపేట నాయుడుపేట పట్టణాన్ని తీర్చి దిద్దుతున్నారు మున్సిపల్ కమిషనర్.



**శభాష్ కమిషనర్ షేక్.ఫజులుల్లా :-**

మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చి దిద్దాలని సంకల్పంతో నాయుడుపేట పట్టణా న్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు నాయుడుపేట కమిషనర్ షేక్.ఫజులుల్లా. ప్రజల చేత శబాష్ కమిషనర్ అనిపించుకుం టున్నారు. 24 గంటలు నాయుడుపేట అభివృద్ధిని కాంక్షిస్తూ ముందుకు సాగుతున్నారు. ఎక్కడ చెత్తపడినా స్వయంగా ఆ ఇంటి వద్దకు వెళ్లి సున్నితంగా అవగాహన కల్పిస్తూ క్లీన్ నాయుడుపేటగా మార్చారు. ప్రజలు ఏ విధమైన ఇబ్బందులు వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

నాయుడుపేట పట్టణ ప్రజల చేత శభాష్ (కమిషనర్) అంటూ మెచ్చు కుంటూ అభినందనలు కురిపిస్తున్నారు నాయుడు పేట పట్టణ ప్రజలు. నాయుడుపేట మున్సిపాలిటీ అత్యంత వేగంగా అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్నది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే ముందుకెన్నోడు లేని విధంగా పారిశుధ్యం పరిశుభ్రత వ్యాపార లావాదేవీల్లో అత్యంత గణనీయమైన మార్పు ను పట్టణ ప్రజలే కాకుండా జిల్లా మొత్తం నాయుడుపేట వైపు చూస్తుంది. అయితే ఏ అభివృద్ధి జరగాలన్న కార్య దక్షకుడు సరైనోడు అయి ఉంటేనే అది సాధ్యమవు తుంది. అటువంటి సరైన అధికారి నాయుడుపేటకు రావడం నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ గా షేక్ పజూలుల్లా బాధ్యతలు స్వీకరించడం తో అప్పటినుండి పట్టణంలో ఖచ్చితమైన అభివృద్ధి మార్పు కనిపిస్తుందని పురపాలక ప్రజలు అంటు న్నారు. కమిషనర్ షేక్ పజల్లుల ఒక లెజెండ్‌గా ప్రజల సమస్యలు తక్షణ పరిష్కా రానికి దారి చూపే ఒక దర్శనికుడుగా సిబ్బందికి ఒక మోడల్ అధికారిగా అందరిని మెప్పించే విధంగా తన పని చేసుకుంటూ అభివృద్ధిని ప్రపంచానికి చూపిస్తూ ముందుకు సాగుతున్నాడని పట్టణంలో ప్రతి నోటా వినిపిస్తుంది. ఇప్పటికే పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంలో కమిషనర్ షేక్ పజూలుల్ల సఫలీకృతులవడం మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుటకు డ్రైనేజీ రోడ్లు మొరుగు దొడ్ల నిర్మాణం పారుకుల అభివృద్ధి చేయడం రోడ్ల విస్తరణ వంటి కార్యక్రమాలపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం ఆయన పనితీరును తెలియజేస్తుంది. రానున్న రోజుల్లో నాయుడు పేట పట్టణం జిల్లాలోనే అత్యంత అభివృద్ధి చెందిన మున్సిపాలిటీగా ఏర్పాటు కావడం తధ్యంగా కనిపిస్తుందని దానికి తోడు కమిషనర్ కృషి ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు బహిరంగంగానే తెలియ జేస్తున్నారు.

# ఎస్పీ జిల్లా ప్రధాన కార్యాలయం సిబ్బందికి హెల్మెట్లు అందజేత

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు జిల్లా ప్రధాన కార్యాలయం నందు పనిచేస్తున్న సిబ్బందికి క్యాంపు ప్రధాన కార్యాలయంలో మంగళవారం హెల్మెట్లు అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని సూచించారు. లైసెన్సు, సంబంధిత రికార్డులు కలిగి ఉండాలని అతివేగం అనర్థాలకు దారితీస్తుంది. ఐదు పది నిమిషాలకు తొందరపడి ప్రాణాలు మీదికి తెచ్చుకోవద్దని, మీ ప్రాణాలు ఎంతో విలువైనవని, మీ మీద ఒక కుటుంబం ఆధారపడి ఉందని ఎప్పుడు గుర్తుంచుకొని వాహనం నడపమని సూచించారు. ఈ కార్యక్రమంలో బి.హేమంత్ ట్రైనీ ఐపీఎస్, కే.రవిమనోహరాచారి, అదనపు ఎస్పీ శాంతి భద్రతలు, రామకృష్ణ చారి డిఎస్పీ ట్రాఫిక్, సాదిక్ అలీ ఏస్‌బి సిఐ, సంజీవ్ కుమార్, భాస్కర్ ట్రాఫిక్ సిఐలు ఎస్ఐలు, సురేష్ బాబు ఎఐ సిబ్బంది పాల్గొన్నారు.



# తిరుపతి నగరంలో అడ్డదిడ్డంగా కేబుల్స్ :కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి నగరంలో అడ్డదిడ్డంగా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న కేబుల్స్‌ను వారంలోపు సరిచేసుకోవా లని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య కేబుల్ ఆపరేటర్లను ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం స్థానిక కేబుల్ ఆపరేటర్స్, ఇంటర్నెట్ ప్రొవైడర్స్, యాడ్ ఏజెన్సీ ప్రతినిధుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో కమిషనర్ మౌర్య నగరం లో ఎక్కడపడితే అక్కడ అస్తవ్యస్తంగా కేబుల్స్ ఉన్నాయన్నారు. దీంతో వాహన చోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందు లకు గురువుతున్నార న్నారు. వాటిని వారం లోపు తొలగించాలన్నారు. తొలగించిన వైర్లను రోడ్డుకి ఇరువైపులా స్థంబాలకు పద్నాలుగు అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసు కోవాలని సూచించారు. గతంలో కూడా సమావేశం నిర్వహించి ఆదేశించినా ఆచరణ లేదన్నారు. ఈ సారి ఉపేక్షించేది లేదని అన్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని గడువులోపు కేబుల్స్ తొలగించాలని అన్నారు. నగరంలో పలు యాడ్ ఏజెన్సీ ల వారు హొర్డింగులు ఏర్పాటు చేశారని, కొంతమంది డబ్బులు చెల్లించకుండా ఉంటున్నారని అన్నారు. వారికి కూడా వారం సమయం ఇస్తున్నామని లేకుంటే నోటీసులు ఇచ్చి ఖచ్చితంగా తొలగిస్తామని హెచ్చరించారు. అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామ న్నారు. నగరం సుందరంగా ఉండేందుకు సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో డీసీపీ మహపాత్ర, ఏసిపిలు బాలాజి, మూర్తి, నగరంలోని లోకల్ కేబుల్ ఆపరేటర్స్, తదితరులు ఉన్నారు.



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# బీమా రంగ భవిష్యత్తును కాపాడండి

- ఎల్ఐసి ఏజెంట్ల హక్కులకు మద్దతు ఇవ్వండి.

ఎంపీ గురుమూర్తి సంఘీభావం.



**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్.** ఎల్ఐసి, ఐఆర్‌డిఏఐ తీసుకువచ్చిన మార్పులు పాలసీదారులు, బీమా పరిశ్రమ, దేశవ్యాప్తంగా 30 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్న నేపథ్యంలో, భారత జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఢిల్లీ రామలీలా మైదాన్‌లో శాంతియుత ప్రదర్శన నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో సమాఖ్యకు చెందిన ప్రతినిధులు తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తిని కలిసి వినతిపత్రం అందజేసి, శాంతియుత ప్రదర్శనకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా తిరుపతి ఎంపీ శ్రీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ, గతంలో కూడా ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంటులో ప్రస్తావించిన విషయం వారికీ గుర్తుచేశారు. ఢిల్లీలో నిర్వహించనున్న శాంతియుత ప్రదర్శనకు తన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, సమస్యల పరిష్కారానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంటులో ప్రశ్నిస్తానని హామీ ఇచ్చారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నేడు వేదసభ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం వేదసభ నిర్వహించనున్నట్టు ఈఓ బాపిరెడ్డి తెలిపారు. దేవస్థానంలో శ్రీ దక్షిణామూర్తి స్వామి వారి సన్నిది వద్ద ఉదయం 9.00 గంటల నుంచి 12 .00 గంటల వరకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వేదపండితులు చేత వేద పారాయణం చేయబడుతుందని తెలిపారు.అదే రోజు దూర్జటి కళాప్రాంగణం వద్ద సాయంత్రం గం. 3.30 ని.లకు వేదపండితుల ఆశీర్వాద స్వస్తి పండితులకు సత్కారము ఉంటుంది.

# శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు, తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి నాయకులను సన్మానించిన... బాలిశెట్టి కిషోర్



**తిరుపతి ,రెవెన్యూ ,మేజర్ న్యూస్.** జనసేన పార్టీ దళపతి మరియు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి వర్యులు కొనెదల పవణ్ కళ్యాణ్ ద్వారా జనసేన పార్టీ లో బాలిశెట్టి కిషోర్ చేరిన సందర్భంగా మంగళవారం మర్యాద పూర్వకంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు టిటిడి ధర్మకర్తలి మండలి సభ్యులు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి నివాసం వద్దు కలిసి ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది. బిజెపి జిల్లా కార్యలయం నందు బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు శ్రీ సామంచి శ్రీనివాస్ మరియు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీ పొనగంటి భాస్కర్ ను శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో బాలిశెట్టి కిషోర్, బండ్ల లక్ష్మి పతి, సూరి రాయల్, కొఠారి సుభాష్, పగడల ప్రవీణ్, అశోక్ రాజు, హేమంత్ రెడ్డి, నారాయణ, నవీన్ రాయల్, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ రాష్ట్ర అధ్యక్షులను కలిసిన తెదేపా నేతలు



**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ని సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మండలంలో ఉన్న తాజా రాజకీయ విశేషాలను వారితో చర్చించారు.ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య,రాష్ట్ర సర్పంచ్ ల సంఘం కార్యానిర్వాహక కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి,స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు,టీడీపీ నాయకులు మురళి నాయుడు, మదన్ మోహన్ నాయుడు తదితరులు ఉన్నారు

# విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం గాదంకి పంచాయతీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను.సందర్శించి, విద్యార్థులతో వ్యక్తిత్వ వికాసంపై విలువైన సమాచారాన్ని అందించి. పిల్లల్లో నైతిక విలువను పెంపొందింప చేసి. అనంతరం విద్యార్థులకు జనసేన ఆధ్వర్యంలో ప్లేట్లు పంపిణీ చేసిన. ఈ కార్యక్రమంలో ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మరియు జనసేన నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న, మండల విద్యాశాఖ అధికారి మనోజ్ కుమార్, ఉపాధ్యాయురాలు, విద్యార్థిని విద్యార్థులు జనసేన పార్టీ నాయకులు మండల అధ్యక్షులు విజయ్, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి, నియోజకవర్గం సంయుక్త కార్యదర్శి అన్నామలై, జనసైనికులు పాల్గొన్నారు.